**గవర్నమెంటు ఆఫీసులో గడియారం నిస్సహాయంగా ఆఫీసువంక చూస్తోంది. టైము ఉదయం పదకొండు అయింది. ఇంకా చాలామంది ఆఫీసుకు రాలేదు.**

నీలిమ గడియారం చూసింది. 'లేటైంది, పని ప్రారంభించాలి' అనుకుని, చీర కొంగు భుజాలనిండా కప్పుకుని, ఫైల్సు ముందుకు లాగుతూ అప్రయత్నంగా ఎదురుగా చూసింది.

పక్క సీటు రాగిణి, సెక్షన్ ఆఫీసరు వెంకట్రావు ఎదురుగా కూర్చుంది.

వెనక్కి జారబడి, కుర్చీలో బాగా ముందుకు వంగి కాళ్లు జాపి కూర్చుంది. ఆమె చీర కుచ్చెళ్లు వెంకట్రావు కాళ్లమీద పడి ఉన్నాయి.

సన్నివేశం ఆమెది, సంతోషం అతనిది.

అతనుకు ముందుకు వంగి ఆమెతో గుసగుస లాడుతున్నట్లుగా మాట్లాడుతున్నాడు.

ఆమె పెదవుల దాచిన మల్లెలు విచ్చుకున్నాయి. ముఖంనిండా వెన్నెల పరచుకుంది.

నీలిమ ఇదంతా గమనిస్తూనే ఉంది. అయినా, ఇదేం కొత్త కాదుగా అనుకుంది.

ఫైల్స్ తీసి, నోట్ రాయసాగింది. ఏకాగ్రతతో రాస్తోంది. పావుగంట గడిచింది.

అంతలో ఆమె అనుకోకుండా కుడివైపు పాత ఫైల్స్ ఉన్న రాక్స్ వెనక్కి చూసింది.

ఒకపక్క రాక్స్, మరో వైపు గోడ. పరిశీలనగా చూస్తే గానీ కనిపించదు.

లీగల్ సెక్షన్ స్టాఫ్ పద్మిని, సుందరం పాత ఫైల్స్ తిరగేస్తున్నారు — కోర్టు కేసు తాలూకు సమాచారం కోసం. ఎడమచేతిలో ఫైలు పట్టుకుని, కుడిచేతి వేళ్లతో చూపిస్తూ చదువుతున్నాడు సుందరం.

పద్మిని చాలా దగ్గరగా ఉంది. ఆమె భుజాలు అతనికి తగులుతున్నాయా అని అనిపించేలా ఉంది. చదవడం పూర్తయింది. ఆమె చీర చెంగు అతని కుడిచేతి మీద పడింది.


అత నేదో అన్నాడు. ఒక్క క్షణం ఆమె కళ్లలో కాంతి. వెంటనే ఆ కాంతి సిగ్గుగా మారింది. కొద్దిగా చిరునవ్వు అయింది.

క్షణంలో అతని చెయ్యి ఆమె నడుముని మృదువుగా గిల్లింది. ఎవరూ చూడ్డంలేదు అనుకుని. అనుకోకుండా నీలిమ కళ్లబడిం దా దృశ్యం. ఇందుకేనేమో, రోజూ సుందరం పది కిలోమీటర్ల దూరం ఉన్న ఆమెను ఇంటికి దిగబెడతాడు.

ఇన్నాళ్లూ ఎవరెవరో చెప్పుకోవడం — బురద జల్లడం అనుకుంది. ఇప్పుడు మనసు కలుక్కుమంది. సరే! ఏం చేయగలం అనుకుని, తన పని తను చేసుకోసాగింది.


* * *


'ఎంతకీ పని తెమలటంలేదు. లంచ్ టైమ్ అందరూ గంటా గంటన్నర తీసుకుంటారు.



తను అరగంట తీసుకున్నా పనింకా మిగిలిపోతూనే ఉంది' అనుకుంటూ నీలిమ, ప్యూన్ కైలాసాన్ని పిలిచి టీ తెమ్మంది. టైము మూడయింది. టీ తాగుతూ ఆఫీసంతా కలయజూసింది. అప్పటికే ఆఫీసు సగం ఖాళీ అయిపోయింది. రాగిణి సీట్లో లేదు.

దూరంగా ఇంకో సెక్షన్‌లో.... అనుపమ, నారాయణమూర్తి కనిపిస్తున్నారు.





# ‘క’సణింతం

ఇంద్రప్రసాద్

అనుపమ నారాయణమూర్తి కుర్చీకి ఆనుకుని నిలబడి నవ్వుతోంది. రాసుకుంటున్న అతని మోచేతులకి ఆమె గుండెలు గుచ్చుకుంటున్నాయా అని అనిపించేలా కనిపిస్తోంది.

అనుపమ మరీనూ! మగాడు చూస్తున్నాడంటే చాలు, సర్దుకునే వంకతో చీర సర్దుకుంటూ నాభి చూపిస్తుంది. ఇంకో సీటు వద్దకు వెళ్లి మగాళ్లకి కనిపించేలా ఫైల్స్ మీద మోచేతులు ఆన్చి వంగుంటుంది. నిమ్మపండు రంగులోని పల్చని పొట్ట కనిపిస్తుంది. నిండుగా రెచ్చగొట్టేలా ఉండే గుండెలు కనిపిస్తూ ఉంటాయి.

అంతలో ప్యూన్ కైలాసం వచ్చి, "అయ్యగారు ఈ కాగితాలు టైపు చేయమన్నారమ్మా! అర్జంటని చెప్పారు. రాగిణమ్మ గారి అత్తగారు హాస్పటల్లో ఉన్నారట, పర్మిషన్ తీసుకుని వెళ్లిపోయారని మీ రడిగితే చెప్పమన్నారు."

ఏమీ అనలేకపోయింది నీలిమ. రాగిణి ఎప్పుడూ ఇంతే! వాళ్లబ్బాయికి జ్వరం అనో, అత్తగారికి ఒంట్లో బాగాలేదనో, లేదా తనే హాస్పిటల్‌కి వెళ్లాలనో వారానికి మూడు రోజులు పర్మిషన్ తీసుకుంటుంది. ఆ పనంతా తనపై పడుతుంది.

చేయ ననడానికి వీలు లేదు. చాలా ముఖ్యమైన పని. ఈ కాగితాలు టైపు చేసి, లాయరు కిచ్చి రేపు కోర్టులో వేయకపోతే కేసు నెగ్గదు, కొట్టేస్తారు. ప్రభుత్వానికి రెండు లక్షలదాకా నష్టం వస్తుంది. రేపే ఆఖరు రోజు.

తప్పనిసరై చేసేసరికి సాయంత్రం ఆరు దాటింది. అప్పటికే అందరూ వెళ్లిపోయారు, ఒకరిద్దరు తప్ప. వెలుగు నెమ్మదిగా జారుకుంటోంది, చీకటి పసిపాపలా పాకుతూ వస్తోంది.

సిటీ బస్సు దొరికి నీలిమ ఇంటికి చేరేసరికి టైము ఏడుంపావు అయింది.

పక్క గదిలో భర్త శంకరం సీరియస్‌గా పరీక్ష రాస్తున్న విద్యార్థిలా ఆఫీసు ఫైల్సు ముందేసుకుని రాసుకుంటున్నాడు. వంటింట్లో చెల్లాయి వంట చేస్తోంది.

బాత్రూమ్‌కి వెళ్లి ముఖం, కాళ్లు చేతులు కడుక్కుని వచ్చేసరికి చెల్లాయి సరళ కాఫీ కలిపి ఇచ్చింది.

ఒక చేత్తో భుజం మీద తువ్వాలుతో ముఖం అద్దుకుంటూ రెండో చేత్తో కాఫీ కప్పు పట్టుకుని భర్త గదిలోకి వెళ్తూ, "ఏమిటి రాస్తున్నారు?" అని అడుగుతూ అతనికి దగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చుంది.

"మా ఆఫీసరు గారి టి.ఏ. బిల్లు."

"మీరు రాయడ మెందుకు?"

"మంచితనం ఎందుకు?"

"ఆయన చేయవలసిన పని మీరు చేయడం మంచితనం ఎందు కవుతుంది?"

"పోనీ, సహాయం అనుకో!"

నీలిమ కా సమాధానం నచ్చలేదు. అది గ్రహించి, "చూడు, నీలిమా! నేను చేసేది గుమస్తా ఉద్యోగం. గుమస్తా ఉద్యోగం చేసేవాళ్లు పై ఆఫీసర్లతో లౌక్యంగా ఉండాలి, వాళ్లకి సహాయం చేయాలి. ఆ పని, ఈ పని అని లేకుండా అన్ని పనులూ చేసి మంచివాడనిపించుకోవాలి. దానివల్ల మనకు



## పాపం దేవానంద్!

'ఎవర్ గ్రీన్ హీరో' అనే ముద్దు పేరు తప్పిస్తే దేవానంద్‌కు చివరకు ఏదీ మిగిలేలా కనిపించడంలేదు. ఒకనాడు మంచి పాటలు, సినిమాలకు పెట్టింది పేరైన ఆయన బ్యానర్ ... ఇవాళ మూలపడింది. తీసిన ఒక్క చిత్రం కూడా విడుదలకు నోచుకోలేదు. 'నవ్‌కేతన్' సినిమాలంటే కొనడానికి పంపిణీదారులు ముందుకు రావడంలేదంటే పరిస్థితి ఎలా మారిందో అర్థం చేసుకోవచ్చు! తను కాకుండా మరెవరైనా హీరో అయితే చిత్రాలెలా ఉంటాయో!

మసూద్ అన్సారి

---

అప్పుడప్పుడూ లాభం ఉంటుంది. అయినా ఇప్పుడు నన్ను డిస్టర్బ్ చేయకు! మళ్లీ విజయవాడ క్యాంపు కెళ్లాలి."

"ఏమిటీ ఇప్పుడు మీరు క్యాంపు కెళ్తున్నారా?"

"అవును. మా ఆఫీసరు గారింటి కెళ్లి గ్యాస్ సిలెండరు, ఈ కాగితాలు ఇచ్చేసి, అటు నుంచి అటు బస్‌స్టాండ్‌కి వెళ్లిపోతా!"

"గ్యాస్ సిలెండర్ ఇచ్చేస్తే ఎలా? మీరు క్యాంపుకి వెళ్లిపోతే ఇంట్లో ఆడవాళ్లిద్దరం ఎలా ఉండగలం?"

"పరవాలేదు, రేపు సాయంత్రానికల్లా వచ్చేస్తా! ఈ ఒక్క రాత్రేగా. గ్యాస్ సిలెండర్ మనకు స్పేర్ ఉందిగా!"

"అయినా ఇలాంటి బ్రాంచ్ పనులకు శ్రీనివాస్ వెళ్లాలిగా! మీ రెళ్తున్నా రేమిటి?"

"ఎవరినైనా పంపవచ్చు. అది మేనేజ రిష్టం. శ్రీనివాసు ఈ రోజు ముందు వెళ్లిపోయాడు. విజయవాడ నుంచి సాయంత్రం ఆరు గంటలకు ఫోనొచ్చింది. అర్జంట్‌గా వెళ్లాలి. అందువల్ల మేనేజర్ 'మీరు వెళ్లండి' అన్నారు. చూశావా, ఆఫీసులో సాయంత్రం ఆలస్యంగా కూర్చోవడం వల్ల ఎంత లాభమో! రేపటి ఖర్చంతా అక్కడ బ్రాంచివాళ్లు భరిస్తారు. దాంతో మనకి రెండు వందలు మిగులు! నేను స్నానం చేసి వస్తా, త్వరగా వడ్డించేయ్!"

నీలిమకి శంకరం మాటలు చిరాకనిపించాయి. వంట గదిలోకి వెళ్లి, డైనింగ్ టేబుల్ మీద ఒక్కొక్కటే సర్దుతోంది. అంతలో చెల్లాయి సరళ వచ్చి,

"అక్కా! ఈ చీర చూడవే!" అంటూ కొత్త చీరొకటి చూపించింది.

"బాగుంది! అయినా నెలాఖరులో చీర కొనడానికి డబ్బు లెక్కడివి?"

"దసరా మామూలు వాటా."

"అదేమిటి?"

"మా ఆఫీసులో బిల్లులు రాసే నలుగురమ్మాయిలం. కస్టమర్స్ దగ్గరనుంచి బిల్లులు రాసినందుకు 'దసరా మామూలు' తీసుకున్నాం. అందులో నావంతు మూడొందలు వచ్చింది. ఆ డబ్బులతో కొన్నాను.

"ఆడపిల్లలు పరాయి మగాళ్ల వద్ద ఇలా డబ్బులు తీసుకోవడం తప్పు కదూ! పరాయి మగాడివద్ద ఆడది డబ్బు తీసుకుంటే తప్పుగా అర్థం రాదూ!"

"ఏమీ రాదు! ఎవరేం అనుకుంటే మాకేం? మా ఆఫీసులో ఆడవాళ్లు లంచాలు తీసుకుంటారు తెలుసా! మేము చాలా నయం" అంటూ చీర తీసుకుని గదిలో కెళ్లిపోయింది.

శంకరం భోజనం చేసి, ఆటోలో గ్యాస్ సిలెండర్ వేసుకుని వెళ్లిపోయాడు.

రాత్రి ఎనిమిదిం పావయింది.

నీలిమ, సరళ భోజనాలు చేసి హాల్లోకి వచ్చి, టీ.వీ. చూస్తున్నారు.

అంతలో పక్కింటి సుజాత, రోజా వచ్చారు. సరళ వాళ్లతో కబుర్లలో పడింది. ముగ్గురూ టీ.వీ.కి ఇంకోపక్క సోఫాలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

నీలిమకి కొద్దికొద్దిగా ఆ మాటలు వినిపిస్తున్నాయి. మాట మాటకీ నవ్వేసుకుంటున్నారు.

"ప్రాక్టికల్స్‌లో ఎక్కువ మార్కుల కోసం ఎవరూ లేని టైమ్‌లో డౌట్స్ వంకతో స్టాఫ్ రూమ్‌కి వెళ్లడం, స్వీట్స్ తీసుకుని లెక్చరర్ ఇంటికి వెళ్లడం చేయాలి" అంటోంది రోజా. రోజా రేపు తన వెళ్తున్నట్లు చెబుతోంది.

"ఏమీ చేయడు. చూస్తూ గుటకలు మింగుతాడు, అంతే!" అంటూ పగలబడి నవ్వుతోంది రోజా.

నీలిమకి ఆ మాటలు వినగానే రోజా వాళ్లక్క గుర్తొచ్చింది.

ఇంటర్నల్ మార్కుల కోసం వాళ్లక్క వాళ్ల ప్రొఫెసర్‌తో చాలా దూరం వెళ్లింది. వాళ్లింట్లో ఈ విషయంలో చాలా పెద్ద గొడవ జరిగింది.

నీలిమ మనసునిండా అశాంతి ఆవరించింది. వాళ్లింకా మాట్లాడుకుంటున్నారు. టైము తొమ్మిది దాటింది. బాధతో లేనిపోని ఆలోచనలు వస్తున్నాయని నీలిమ బెడ్రూమ్‌లోకి వెళ్తూ, పడుకునేముందు అన్ని తలుపులూ జాగ్రత్తగా వేయమని సరళకు చెప్పి, నిద్ర కుపక్రమించింది.

* * *

నీలిమ మంచంమీద దొర్లుతోంది కాని, నిద్ర రావటంలేదు. ఆమె కళ్లముందు రాగిణి, పద్మిని, అనుపమ, సరళ, రోజా, వాళ్లక్క కదలసాగారు.

ఏమిటి? ఆడవాళ్లంతా ఇలా అయిపోతున్నారు?


రాగిణి పని ఎగ్గొట్టడం కోసం, పర్మిషన్‌ల కోసం కాలు తొక్కుతుందా?

పద్మిని మూడు రూపాయల సిటీ బస్సు డబ్బులు మిగలడం కోసం అవన్నీ భరిస్తోందా?

అనుపమ ఎందుకలా ఉంటోంది?

చెల్లెలు సరళకి చెడ్డపేరుకన్నా డబ్బే ముఖ్యమా?

రోజా ప్రాక్టికల్ మార్కుల కోసం అంత చీప్‌గా ప్రవర్తించాలా?



వాళ్లక్క ఇంటర్నల్ మార్కులకోసం ఇంకా అసహ్యంగా ... అబార్షన్ వరకూ వెళ్లిందే?

ఎందు కిలా ప్రవర్తిస్తున్నారు ఆడవాళ్లు. ఇలా లేకుండా వీళ్ల పనులు జరగవా?

శంకరం మాత్రం వీళ్లలా లేడూ?

మగవాడు కాబట్టి చెడ్డగా అనిపించడంలేదు. అంతేనా?

ఆఫీసర్ల మెప్పు పొందడం కోసం గొడ్డు చాకిరీ చేసి, 'మంచి వర్కర్' అనిపించుకుని, అనవసరమైన పనులన్నీ చేసి, 'సహాయం చేసేవా'డనిపించుకుని, ఎదుటివాళ్లకి రావలసిన డబ్బులు తనకొచ్చేలా చేసుకుని, 'లౌక్యు'డనిపించుకుని ... శంకరం చేసే ఇవన్నీ చెడ్డపనులు కావూ? ఆఫీర్లని 'కాకా' పట్టడం కాదూ!

తను చదువుకునే రోజుల్లో ఇలా కాకా పట్టడాన్ని, 'క' గుణింతం అని నిక్‌నేమ్ పెట్టి, కాకా పట్టే కుర్రాళ్లని వీడికి 'క' గుణింతం బాగా వచ్చే, అని 'క'గుణింతంగాడే అని అనుకుని నవ్వుకునేవాళ్లం కాదూ!

అంటే! ఇప్పుడు ఆడవాళ్లు కూడా కాకా పడుతున్నారా?

తన భర్త గ్యాస్ సిలెండర్ పట్టుకెళ్లి, టి.ఏ. బిల్లు రాసి కాకా పడితే, రాగిణి కాలు తొక్కి కాకా పడుతోంది! పద్మిని భుజం తగిలించి కాకా పడుతోంది, అనుపమ అందం కనువిందు చేసి కాకా పడుతోంది! ఇదంతా లౌక్యమే!?

మగవాడి ఈ విషయంలో అలవాటు పడిపోయింది సమాజం. ఆడదాన్ని ఇంకా అలవాటు పడలేదు. అంతేనా?

ఆడదాన్ని లౌక్యం ఆమె శీలానికి చెడ్డపేరు తీసుకురావడంలేదూ?

ఒకప్పుడు ఆడదాని శీలం వ్యక్తిగతమే కాదు, సామాజికం కూడా. ఆమె శీలాన్ని పదిమంది అంగీకరించడం కూడా ముఖ్యంగా ఉండేది. మరి ఇప్పుడు శీలం వ్యక్తిగతమైపోయింది. తన మనస్సాక్షే ముఖ్యం అని భావిస్తోంది స్త్రీ. పదిమందిని లెక్క చేయడంలేదు. శీలానికి ఉన్న నియమాల్ని పట్టించుకోవడంలేదు.

రోజులు మారిపోయాయి. శీలానికి ఉన్న సున్నితమైన తెర కాస్తా తొలగిపోయింది.

స్త్రీ మనసులో చపలత్వం ఎక్కువైపోయింది.

అమ్మాయిలు చదువుకుని ఉద్యోగం చేయడం ఈ రోజుల్లో తప్పనిసరైంది. అనుక్షణం మగవాడితో సమానంగా సమాజంలో పక్కపక్కనే సాగవలసివస్తోంది. అటువంటప్పుడు, మగవాడికి తప్పనిసరైన పని ఆడదానికి తప్పనిసరి కాకుండా ఉంటుందా?

అందువల్ల అసందర్భంగా ప్రవర్తించడం, అవసరం అనుకుంటోందా ఆడది?

లేదు! ఎప్పటికీ ఆడది అలా ఉండకూడదు. పొట్టకూటికోసం చేసే వ్యభిచారం తప్పు కాదు! కాని ఇదిమాత్రం తప్పు!

# స్క్రీన్, పెనాసోనిక్ అవార్డు గ్రహీత మాధురీదీక్షిత్ 'తొలి' అనుభవాలు

సేకరణ: ఎస్.రమేష్

'హమ్ ఆప్‌కే హైఁ కోన్' హిందీ చిత్రం హీరోయిన్ మాధురీ దీక్షిత్‌కు స్క్రీన్, పెనాసోనిక్ వారు ఉత్తమ నటిగా అవార్డు ఇచ్చారు. ఆమె నటించిన 'ఖల్ నాయక్' చిత్రంలోని 'చోలీకే పీఛే క్యాహై' ఎంత పాపులర్ అయిందంటే అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్ ఈ పాటను తరచూ వింటూ, వీడియోలో చూస్తూ ఆనందించేవాడు. అప్పట్లో భారతదేశపు అత్యంత సెక్సీ సినీ తారగా బ్రిటన్ పత్రిక 'సన్‌డే టెలిగ్రాఫ్'లో ప్రచురించింది. అయినా సెక్సీ తారగా ఆమె కనిపించలేదు. అమాయకంగా ఉండే మాధురి తొలి అనుభవాలను-చిత్ర రంగంలో-తెలుసుకుందాం.



మొట్టమొదటి లవ్ సీన్ : 'తేజాబ్'లో 'కహ దోకే తుమ్' పాట తర్వాత అనుపమ్‌ఖేర్, నేను పాల్గొన్న దృశ్యం. 'అబోధ్' చిత్రంలో హీరో తపస్ పాలేని, నేను పరుగెత్తుకుంటూ వచ్చి కౌగిలించుకునే సీన్. అదే తొలి చిత్రం, తొలి దృశ్యం కావడం వల్ల ఆరు టేకులు తీసుకున్నాను.

తొలి చిత్రం : 1984లో 'అబోధ్' (హిందీ)

మొదటి ట్రాజెడీ సీన్ : అది 'ప్రేమ్ ప్రతిగ్యా' చిత్రంలో ఓ ప్రొఫెసర్‌కు నేను అసిస్టెంట్‌గా నటించాను. ప్రొఫెసర్ నన్ను ప్రేమిస్తాడు. నాకు ఆ విషయం తెలియక ఒక దాదాను అభిమానిస్తాను. నేను నా ప్రియుడి దగ్గరకు వెళ్లిపోతూ ప్రొఫెసర్‌ను 'భోంచేశారా?' అని అడుగుతాను. ఆ షూటింగ్ అయిపోయాక ఓ గంటసేపు ఏడుస్తూ ఉండిపోయాను.



నా మొదటి డ్యాన్స్ : 'ఉత్తర్ దక్షిణ్' చిత్రంలో 'లైలా మార్ గయా, సోనీ తలాబ్ గయా' అనే గ్రూప్ సాంగ్ డ్యాన్స్‌లో పాల్గొన్నాను.

నా మొదటి 'ముద్దు' దృశ్యం : మొదటి ముద్దు దృశ్యం 'దయావాన్' చిత్రంలోది.

మొదట చూసిన ప్రీమియం షో : ప్రేక్షకులు, సినిమా రంగ ప్రముఖులతో 'ఉత్తర్ — దక్షిణ్' చిత్రం ప్రీమియం షో.

నేను మొదటి ప్రేమించింది : చిన్నప్పటి నుంచి ఇప్పటివరకు 'కథక్' నృత్యాన్ని ప్రేమిస్తున్నాను, ఆరాధిస్తున్నాను.

అక్కడ శరీరం మలినమవుతోంది. ఇక్కడ మనసు మలిన మవుతోంది!

ఈ మనసు కాలుష్యం ముందు తరాలకు ప్రవహిస్తుంది. అలా జరగకూడదు. తాత్కాలిక ప్రలోభాల కోసం ఆడది కాకాలు పట్టకూడదు.

అమ్మాయిలు మనసులో చపలత్వాన్ని కాదు, వ్యక్తిత్వాన్ని నింపుకోవాలి!

మనసు పవిత్రమైనది — అది ఎంగిలి కాకూడదు.

ప్రేమ జీవనదిలాంటిది — అందులో కాలుష్యం కలువకూడదు. ఇది ముందుతరాలకి చెప్పాలి!

అది రేపు సరళతోనే ప్రారంభించాలి!

* * *

నీలిమ కింకా నిద్ర రావడంలేదు. ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయింది. అనుకోకుండా నీలిమ ఆలోచనలు ఒక్కసారిగా ఆగిపోయాయి.

ఆదర్శం వేరు, జీవితం వేరు.

"నిజమేనేమో! అలా ఉండటం అవసరమేమో!" జీవితం ప్రశ్నించింది.

ఇంతమందికి తప్పు కానిది, తనొక్కదానికే ఎందుకు తప్పవుతుంది?

ఇది సమాజంలో వచ్చిన మార్పు. వచ్చిన ఈ మార్పు వెనక్కి వెళ్లదు. మనమే మారాలి.

ఆ మాటకొస్తే ఎవరి పరిస్థితికి ఎవరి స్థాయికి వాళ్లే శీలవంతులు. కా దనేవా రెవరు? అయినా, ఇంకొకరి శీలం గురించి మాట్లాడే అర్హత ఈ రోజుల్లో ఎవరికైనా ఉందా?

మారుతున్న సమాజంతో తనే మారాలి!

పదిమంది చేసేదే ధర్మం. అందరూ ఆచరించేదే నియమం. అందరూ నడిచేదే రహదారి అవుతుంది కాని, ఆకాశమార్గం విశాలమైనా అది రహదారి కాదు.

ఇకపై ఆఫీసులో తను బలిపశువు కాకూడదు.

తనూ 'క' గుణింతం ఉపయోగించాలి.

రేపు ఆఫీసుకి వెళ్లగానే, రాగిణికన్నా ముందు వెంకట్రావు దగ్గరకు వెళ్లి కబుర్లలో పెట్టి తనవైపు తిప్పుకోవాలి. ఇకపై తనూ పని ఎగ్గొట్టి, హాయిగా గడపాలి! మూడు గంటలకల్లా ఆఫీసులోంచి బయటపడాలి!

* * *

## బాలీవుడ్ బాణీ



### మోడల్‌గా అమితాభ్

దశాబ్ద కాలం తర్వాత అమితాభ్ బచ్చన్ మోడల్‌గా నటించడానికి అంగీకరించాడు. బి.పి.ఎల్. లేటెస్ట్ ఆడ్‌లో నటించడానికి అమితాభ్ పది కోట్లు అడిగాడు. ఇండియాలో ఎవరికీ ఇంత పెద్ద మొత్తంలో బి.పి.ఎల్. సంస్థ పారితోషికం చెల్లించలేదు. గతంలో నస్లీవాడియాతో ఉన్న స్నేహ సంబంధాల వల్ల బోంబే డైయింగ్ మోడల్‌గా అమితాభ్ నటించాడు. అప్పుడు స్నేహం కోసం చేస్తే, ఇప్పుడు డబ్బు కోసం!

మసూద్ అన్సారి

---

మర్నాడు నీలిమ మరింత నీట్‌గా, ట్రిమ్‌గా తయారయింది. కనుబొమలు మరింత తీర్చిదిద్దింది. కళ్ల అంచుల్లో కాటుకతో ఒంపులు దిద్దింది. మానేసిన లిప్‌స్టిక్ మరింత వేసింది.

ఒక్కసారి కింది పెదవి కొరికి, అద్దంలో చూసుకుంది.

ఆ పెదవి కొరకడం చూస్తే రెండు కళ్ల ప్రవరాఖ్యుడు సొమ్మసిల్లిపోతాడు. వేయి కళ్ల ఇంద్రుడైతే మూర్ఛపోతాడు.

రెండు పెదవుల్నీ సున్నాలా చుట్టి, 'ముద్దు' అన్నట్టు ముందుకు తోసింది. అద్దంలో చూసుకుని ముచ్చటపడింది. ఎవరికీ కనిపించకుండా తన అంగీకారం ఇలా చెప్పడం మంచిదని నిర్ణయించుకుంది.

రోజూకన్నా అరగంట ముందే బయలుదేరింది. ఆఫీసుకు చేరేసరికి వెంకట్రావు రాలేదు. ఇంకా అరగంట టైముంది.

సీటులో కూర్చుని, వెంకట్రావు వస్తే తను చేయాలనుకున్నవన్నీ గుర్తుకు తెచ్చుకుంది.

అంతే! ఒళ్లంతా ముచ్చెమటలు పోశాయి. శరీరం సన్నగా కంపించింది.

అమ్మో! అలా చేయడం ఎంత పొరపాటు!

నా శీలం నా కోసం నేను కాపాడుకునేది. ఇంకొకరి కోసం పాడుచేసుకునేది కాదు! తాత్కాలిక ప్రలోభాలకు పణంగా పెట్టేది కాదు!

శీలానికి మనస్సాక్షే ముఖ్యం. అయినా మనశ్శాంతి కూడా ముఖ్యం'.

ఇలా చేస్తే మనసునిండా అనుమానం, భయం, అవమానంతో అశాంతి నిలయమైపోదూ? తన మనసే తనకు శత్రువైపోదూ! మనశ్శాంతికి మూలం మనస్సాక్షే! మరి మనసు దొంగసాక్ష్యం చెబితే? అశాంతి తప్పదు!

బాధ చీకటిలాంటిది. చీకట్లో తప్పు చేయాలనిపిస్తుంది. వివేకం వెలుగులాంటిది. వెలుగులో తప్పుని తప్పించుకోవాలని చూస్తుంది. ఇప్పుడు నీలిమ వెలుగులో ఉంది!

కంగారుగా టైము వంక చూసింది. ఇంకో పావుగంటలో వెంకట్రావు వచ్చేస్తాడు.

గబగబా బాత్రూమ్ వైపు పరుగెత్తింది. కళ్ల అంచుల్లో కాటుక వంపులు తుడిచేసింది. తీర్చిదిద్దిన కనుబొమలు చెరిపేసింది. పెదవుల లిప్‌స్టిక్ కర్చీఫ్‌తో తుడిచేసింది!

వచ్చి తన సీట్లో కూర్చుంది.

వెంకట్రావు అప్పుడే వచ్చాడు. సరిగ్గా టైము పదయింది.

అతనివంక నిర్మలంగా చూసి, చీర భుజాలనిండా కప్పుకుని, పని ప్రారంభించింది నీలిమ.

★

